జీవ-భూ రసాయనిక వలయాలు

1. పునరుద్ధరింపదగిన వనరులు?

జ. గాలి, నీరు

2. అన్ని జీవుల శరీరంలో అతి ముఖ్యమైన పదార్థం?

జ. నీరు

3. శరీర బరువులో నీటి శాతం?

జ. 70–75

4. భూమ్మీద మొత్తం నీటిలో సముద్రంలో ఉన్న శాతం?

జ. 97 శాతం

5. మానవుడికి ఉపయోగపడే మంచినీటి వనరులు?

జ. నదులు, సరస్సులు

జలసంచలన వలయం

6. సముద్రం, భూమి, వాతావరణాల మధ్య నీటి మార్పిడి ఓ వలయ రూపంలో ఉంటుంది. దీని పేరు?

జ. జలసంచలన వలయం లేదా హైడ్రోలాజికల్ వలయం

7. సముద్రం, నదులు, సరస్సుల నుంచి అధిక భాగం నీరు ఏ రూపంలో వాతావరణంలోకి చేరుతుంది?

జ. ఆవిరి రూపంలో

8. ప్రపంచంలో నీటి వలయం దెబ్బతినడానికి కారణం?

జ. అడవుల నిర్మూలన

9. సముద్రాల్లో నీటి పరిణామం?

జ. 1,370,000 ఘన.కి.మీ

10. ధ్రువ హిమం, గ్లేసియర్స్, వద్ద నీటి ఘన పరిణామం?

జ. 29,000 ఘన.కి.మీ

11. ఉప్పునీటి సరస్సుల్లో నీటి ఘన పరిమాణం?

జ. 104 ఘన.కి.మీ

12. వాతావరణంలో నీటి ఆవిరి నీటి ఘనపరిమాణం ?

జ. 14 ఘన.కి.మీ

13. నదులు, సరస్సుల నుంచి భూమి పొరల్లోకి చేరిన వర్షపు నీటిని ఏమంటారు?

జ. భూగర్భ జలం

14. బావిలోని నీటికి ఆధారమైన నేల అడుగు పొరల్లో ఉన్న నీటిని ఏమంటారు?

జ. భూగర్భ జలం

15. భూగర్భ జలం పైస్థాయిని ఏమంటారు?

జ. నీటి మట్టం

16. భూగర్భ జలంలోని నీటి మట్టం తగ్గడానికి కారణం?

జ. అనావృష్టి పరిస్థితులు, గొట్టపు బావులు

17. భూమిని చుట్టి ఉన్న వాయువుల మిశ్రమాన్ని ఏమంటారు?

జ. వాతావరణం

18. భూమి నుంచి ఎన్ని కిలో మీటర్ల పైన గాలి ఉండదు?

జ. 10,000

19. గాలిలో నైట్రోజన్ శాతం?

జ. 78.084 శాతం

20. గాలిలో ఆక్సిజన్ శాతం?

జ. 20.946 శాతం

21. గాలిలో ఆర్గాన్ వాయువు శాతం?

జ. 0.934

22. నైట్రోజన్, ఆక్సిజన్ తర్వాత గాలిలో ఎక్కువ శాతం ఉన్న వాయువు?

జ. ఆర్గాన్

23. జీవ, నిర్జీవ అంశాలకు మధ్య వాయువులు ఏ రూపంలో మార్పిడి చెందుతాయి?

జ. వలయం రూపంలో

నైట్రోజన్ వలయం

24. బాక్టీరియా నుంచి మానవుని వరకు ఉన్న జీవులన్నింటికి అతి ముఖ్యమైన వాయువు?

జ. నైట్రోజన్

25. అమ్మోనియం, నైట్రేటుల నుంచి నైట్రేటు రూపంలో ఉన్న నైట్రోజన్‌ను గ్రహించేవి?

జ. మొక్కలు

26. వాతావరణంలో నైట్రోజన్‌ను అమ్మోనియాగా మార్చే జీవులు?

జ. నీలి ఆకుపచ్చ శైవలం(నాస్టాక్), బాక్టీరియా(రైజోబియం)

27. మొక్కలు, జంతువులు చనిపోయినప్పుడు వాటి శరీర కణాలను బాక్టీరియాలు విచ్ఛేదనం చేసి వాతావరణంలోకి విడుదల చేసే వాయువు?

జ. నైట్రోజన్

28. మెరుపులు వచ్చే సమయంలో వెలువడే నైట్రోజన్‌ను వేటిలో వాడతారు?

జ. కర్మాగారాల్లో

29. మెరువుల వల్ల వాతావరణంలోని నైట్రోజన్ దేనిగా మారుతుంది?

జ.నైట్రేట్లుగా

ఆక్సిజన్ వలయం

30. నేల మీది జీవులు ఆక్సిజన్‌ను ఎక్కడి నుంచి తీసుకుంటాయి?

జ. గాలి నుంచి

31. జలచర జీవులకు ఆక్సిజన్ స్థావరం?

జ. నీటిలో కరిగి ఉన్న ఆక్సిజన్

32. శ్వాసక్రియలో చివరి పదార్థాలు?

జ. నీరు, కార్బన్ డై ఆక్సైడ్

33. నీరు, కార్బన్ డై ఆక్సైడ్‌ను మొక్కలు కిరణజన్య సంయోగక్రియలో ఉపయోగించుకొని విడుదల చేసే వాయువు?

జ. ఆక్సిజన్

34. అగ్నిపర్వతాల విజృంభనలో ఏ వాయువు వినియోగం చెందుతుంది?

జ. ఆక్సిజన్

35. ఆక్సిజన్‌కు మరో రూపం?

జ. ఓజోన్

36. వాతావరణంపై పొరల్లో ఉన్న ఆక్సిజన్ దేనిగా మారుతుంది?

జ. ఓజోన్

$$3O_2 \xrightarrow{\text{సూర్యరశ్మి}} 2O_3$$

ఆక్సిజన్ ఓజోన్

37. భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తులో ఓజోన్ వాయువు ఉంది?

జ. 16–23 కి.మీ

38. సూర్యుని నుంచి భూమికి చేరే కిరణాలు?

జ. అతినీల లోహిత, దృశ్య, పరారుణ కిరణాలు

39. తక్కువ తరంగ దైర్ఘ్యం కలిగి, జీవులకు హాని కలుగ జేసే కిరణాలు?

జ. అతినీలలోహిత కిరణాలు

40. అతినీలలోహిత కిరణాలను శోషణం చేసుకునే శక్తి దేనికి ఉంది?

జ. ఓజోన్‌కు

41. మానవులు, జంతువులకు కాన్సర్ రావడానికి కారణమైన కిరణాలు?

జ. అతినీలలోహిత కిరణాలు

కర్బన వలయం

42. గాలిలోని కర్బన పదార్థం ఏ రూపంలో ఉంటుంది?

జ. కార్బన్ డై ఆక్సైడ్

43. వాతావరణంలో తక్కువ శాతంలో ఉన్న వాయువు?

జ. కార్బన్ డై ఆక్సైడ్

44. వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ శాతం?

జ. 0.033

45. సూర్య కిరణాల వల్ల భూమి పై పొర వేడెక్కి ఏ కిరణాలను విడుదల చేస్తుంది?

జ. పరారుణ కిరణాలు

46. గ్రీన్ హౌస్ ఎఫెక్ట్‌కు కారణమైన వాయువు?

జ. కార్బన్ డై ఆక్సైడ్

47. వాతావరణంలో ఏ వాయువు లేకపోతే భూమి చల్లబడుతుంది?

జ. కార్బన్ డై ఆక్సైడ్

48. మొక్కలు కిరణజన్య సంయోగక్రియలో ఉపయోగించుకునే వాయువు?

జ. కార్బన్ డై ఆక్సైడ్

49. కిరణజన్య సంయోగక్రియలో కార్బన్ డై ఆక్సైడ్ దేనిగా మారుతుంది?

జ. గ్లూకోజుగా

50. శ్వాసక్రియలో విడుదలయ్యే వాయువు?

జ. కార్బన్ డై ఆక్సైడ్